**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.19-11-2021.**

## <u>ప్రతి శుక్రవారం నిర్వహించే "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమంలో " 11 " ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమీషనర్ గారు</u>

గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా ప్రతి శుక్రవారం పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.

ది.19.11.2021వ తేదీన విజయవాడ పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నిర్వహించిన **"పోలీస్ వెల్ఫేర్ డే"** కార్యక్రమాన్ని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి పర్యవేక్షణలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి గారు వివిధ సమస్యలపై వచ్చిన పోలీస్ సిబ్బంది నుండి **<u>11 ఫిర్యాదులు</u>** స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి వాటిని సత్వరం పరిష్కరించవలసినదిగా సంబంధిత విభాగాల సిబ్బందికి అడ్మిన్ డి.సి.పి.గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రతి శుక్రవారం నిర్వహించే **పోలీస్ వెల్ఫేర్** డే కార్యక్రమాన్ని సిబ్బంది స్వయంగా తమ సమస్యలను విన్నవించిన వెంటనే వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కావున పోలీస్ సంక్షేమం దృష్ట్యా నిర్వహించే ఈ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని అవసరం ఉన్న పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమీషనర్ గారు తెలియజేశారు.

--x--